విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సేవ్ జర్నలిస్టు డే దినోత్సవం సందర్భంగా
మహాత్మాగాంధీకి వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర- రాపూరు:సేవ్ జర్నలిస్టు డే సందర్భంగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ కి జర్నలిస్టులు ఎదురు కుంటున్న సమస్యల గురించి వినతి పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా కార్య వర్గ సభ్యులు పాలవెల్లి గోపీచంద్ (విశాలాంధ) ఆధ్వర్యంలో విలేకరుల సమస్యలపై గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యూజె కార్యవర్గసభ్యులు గోపి చంద్ మాట్లాడుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూ నియన్ నిర్ణయం మేరకు ఏపి యుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఐవి సుబ్బారావు చందు జనార్ధన్ పిలు పుమేరకు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొల్లూరు వెంకటే శ్వర్లు సిహెచ్ మస్తాన్ రెడ్డిల సూచనల మేరకు సీని యర్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కోతలు విధించడం మరియు జర్న లిస్టులకు అందవలసిన ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు జాప్యం చేస్తున్నా రని, జర్నలిస్టు లపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు,అక్రమ కేసులు పెడుతున్నారని,అనేకమా ర్లు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులకు వినతి పత్రం అందించిన స్పందిం చడంలేదని గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికిపూలమాలవేసి వినతిపత్రం అంద జేయడంజరిగిందని ఏపియుడబ్ల్యూజె జిల్లా కార్యవర్గ సభ్యులు పాలవల్లి గోపీచంద్ తెలి యజే సారు. ఈకార్యక్రమంలోరాపూరుప్రింట్,ఎలక్ట్రానిక్‌యుట్యూబ్‌జర్నలిస్టులందరు పాల్గొన్నారు.

దివ్యాంగుల మధ్య మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీకందుకూరు వారి ఆధ్వర్యంలో ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయ ంకృషి మానసిక వికలాంగుల పాఠశాల ఆశ్రమంలో పిల్లలకు టవల్స్ , బిస్కెట్లు, స్నాక్స్ అంద చేయ డం జరిగింది . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆలిండియా వాసవి సత్ర సము దా యాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆచరించి నమ్మిన సిద్ధాంతం సేవ చేయడమేనని, అటువంటి సేవా కార్యక్రమం ఆ మహనీ యుని జయ ంతి రోజున చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు , చీదెళ్ళ మణికంఠ పాల్గొన్నారు.

కాగితాలపూరు సచివాలయంలో గాంధీ జయంతి వేడుకలు



విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని కాగితాల పోరు సచివాలయంలో గాంధీ జయంతి వేడుకలు గ్రామ సచివాలయంలో సర్పంచ్ చెముడు గుంట ఏడుకొండలు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు గుమ్మా రవీంద్ర, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధం చేయాలి

- గాంధీ జయంతి వేడుకలో బీజేపీ జిల్లానేత బోలా శీను

విశాలాంధ్ర :-మనుబోలు: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్యపానం నిషేధించాలని జిల్లా బిజెపి నేత బాల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండి పాదయాత్ర చేసే సమయంలో మహిళల కళ్ళల్లో ఆనందం చూడటానికి సంపూర్ణ మద్యపాన్నిషేధం విధిస్తానని, ఆంధ్రప్రదేశ్లో మద్యం షాపులు లేకుండానే చేస్తానని చెప్పి వాగ్దానాలు చేయడం జరిగినదన్నారు. అధికారంలోకి వచ్చి న తర్వాత దశలవారీగా మద్యపానిషేధం చేస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగినది. గ్రామాల్లో ఎక్కడ కూడా బెల్ట్ షాపు లేకుండా చేస్తానని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మార్లు మద్యపానం నిషేధంపై మాట తప్పుతూ నాసిరకమైన మద్యాన్ని అందిస్తూ ఆ మద్యపా నము కూడా తయారీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత ఫ్యాక్టరీలో తయారు చేసి నాసిరకమైన లిక్కర్ ను ప్రజలకు అందించడం వల్ల, అనేకమంది ఈ కల్తీ మద్యం తాగి వేలమందిఅనారోగ్యం పాలవుతూ, వేలమంది చనిపోవడం జరిగినదన్నారు.మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి బ్రాందీ షాపులపై లక్షల కోట్లు అక్రమ సంపాదన సంపాదిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలోనే, ప్రపంచ దేశాల్లోనే ఏకడ లేనివిధంగా మద్యం షాపులను సుమారు 9800 కోట్లకు కుదువ పెట్టడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మద్యపాన నిషేధం చేసి ఆంధ్రప్రదేశ్లో ఉన్న మహిళలను ఆదుకోవాలని, ముందు బాబులు అనారోగ్యం పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైనుందన్నారు.

శాంతి ,అహింసనే ఆయుధాలుగా మలిచిన ఆదర్శప్రాయుడు గాంధీ

- ఎంపీడీవో చేవూరి శ్రీదేవి

విశాలాంధ్ర - వరికుంటపాడు: జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఘనంగా నిర్వహించిన మండల అభివృద్ధి అధికారి చేవూరి శ్రీదేవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జన్మించిన రోజు ఈరో జు యావత్ భారతదేశానికి ఒక పెద్ద పండుగ రోజు అని ఆమె అన్నారు. సత్యం, శాంతి, అహింసనే ఆయుధాలుగా మార్చి భరతమాత సంకెళ్లను తెంచి, భరతజాతిని జాగృతం చేసిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహా త్మా గాంధీ అని ఆమె అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసు కొని యువత ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. తదుపరిజై జవాన్ జైకిసాన్ అనే నినాదం ఇచ్చిన నిస్వార్థ నిష్కలంక దేశభక్తుడు లాల్ బహు దూర్‌శాస్త్రి 119వ జయంతి వేడుకలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీకార్యదర్శులు,ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు, భువనేశ్వరి నిరాహార దీక్షలకు మద్దతుగా కోవూరులో దీక్ష

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: టీడీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ,తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు లో భాగంగా "సత్యమేవ జయతే " నినాదం తో నారా చంద్రబాబునాయుడు, భువనే శ్వరి గార్ల నిరాహార దీక్షలకు మద్దతుగా కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో స్థానిక కోవూరు పట్టణంలో మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నిరా హార దీక్ష చేపట్టారు. పై దీక్ష కు హాజరై సంఘీభావం తెలిపిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ అనంతరం దీక్ష చేపట్టిన పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింప చేశారు.

మరుపురాని మహోన్నత వ్యక్తి మహాత్మగాంధీ: జనసేన

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జనసేన పార్టీ నగర అధ్యక్షులు సుజయ్ బాబు ఆధ్వర్యంలో, సోమవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్దనున్న, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ శాంతియుత మార్గంలో స్వాతంత్రం సాధించిన మరుపురాని మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. దేశంలోని ప్రజలందరూ ఆయన ఆశయాలు ఆదర్శప్రాయం అన్నారు. ముఖ్యంగా నేటి యువతకు, విద్యా ర్థులకు ఆయన ఆశయాలతో ముందుకు సాగాలని కోరారు. ఆశయాలకు అనుగుణంగా విద్యా ర్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. అహింసే ఆయుధంగా ఎంతో ఓర్పు, నేర్పుతో బ్రిటీషర్ల పై పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం సమకూర్చిన ఘనత బాపూజీకి దక్కుతుం దన్నారు. ఈరోజు మనం అనుభవించే స్వేచ్ఛ ఆనాటి మహనీయుల త్యాగ ఫలాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుందర్ రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి కరీం, జగదీష్ రెడ్డి, నగర డివిజన్ ఇంచార్జులు పవన్ యాదవ్ , అనుదీప్ రెడ్డి , అజయ్ బాబు , శ్రీనివాస్ ముదిరాజ్ , ఉదయ్ కిరణ్ , నగర నాయ కులు జీవన్ , మాధవ్ ,షారూ,వెంకటేశ్వర్లు, ప్రవీణ్ , కిషోర్ , సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో సమాజంలోకి రావాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జైలు జీవితంతో ఖైదీలలో పరి వర్తన రావాలని , విడుదలైన తరువాత సత్ప్రవర్తనతో సమా జంలో జీవించాలనిజిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ అన్నా రు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం వెంకటా చలం మండలం, కాకుటూరు వద్ద గల జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్, అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ న్యాయమూర్తిఎస్.సరస్వతి,జిల్లా ఎస్.పి తిరు మలేశ్వర రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధా రిటీ సెక్రెటరీ కె. వాణి, అడి షనల్ ఎస్.పి హిమవతి తదితరులు పాల్గొని జైలు ఆవరణలో మొక్క లను నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి మహాత్మా గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ, జైలు జీవితం గడుపుచున్న ఖైదీలకు మహాత్మా గాంధీ జీవించిన జీవితం,ఆజీవితలక్ష్యాన్ని తెలియచేసి, ఖైదీలు అంతా పరిబ యటకు రావాలన్న సంకల్పంతో జాతిపిత మహా త్మా గాంధీ జయంతి రోజున ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ప్రతి సంవ త్సరం నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు మహాత్మాగాంధీ అనుసరించిన అహి ంసా జీవి తాన్ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని సత్ప్ర వర్తన తో మెలగాలని కలెక్టర్ సూచించారు. మనం పుట్టేట ప్పుడు, తల్లిదండ్రులు మనల్ని పెంచేటప్పుడు మనమంతా మంచి వారిగానే ఎదుగదామని, అయితే ఏదో ఒక కారణం చేత, పరిసరాల ప్రభావం వలన క్షణికావే శంలో నేరాలు చేస్తారే గానీ కావాలని ఎవరు నేరం చేసి జైలుకు రారన్నారు. గతంలో నేరం చేసి జైలుకు వచ్చిన ఖైదీలకు కఠినమైన శిక్షలు అమలు చేసే వారని, నేడు ఆ పరిస్థితులులేవని,నేరంచేసిన వారికి ఒక అవ కాశం ఇవ్వాలని,వారు మంచి సత్ప్రవర్తనతో సమాజంలో జీవి తాన్ని కొనసాగించాలనిచట్టాల్లో అనేక మార్పులుతీసుకు రావడం జరిగిందన్నారు. చాలా మంది ఖైదీలు జైలు జీవితం అనుభవిస్తూ డిగ్రీ పాస్ అవ్వడం సంతోషమని, అయితే కొంత మంది ఖైదీలు గ్రూపుగా ఏర్పడి జైలు జీవితం అనంతరం బయటకు వచ్చిన తరువాత మరలా నేరాలు చేస్తున్నట్లు మీడి యాలో మనమంతా చూస్తున్నామన్నారు నేడు జైలులో అనేక వృత్తుల్లో అవసరమైన శిక్షణా కార్యక్రమాలు అమలు చేయ డంతో పాటు మంచి వాతావరణంలో మంచి భోజన వసతి, వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుచున్న దన్నారు. ప్రతి ఖైదీ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జైలు జీవితం అనంతరం బయటకు వచ్చేటప్పుడు మంచి ఆలోచనలతో, సత్ప్రవర్తనతో బయటకు రావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్, అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ న్యాయమూర్తి ఎస్. సరస్వతి, జిల్లా ఎస్.పి తిరు మలేశ్వర రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధారిటీ సెక్రెటరీ కె. వాణి, అడిషనల్ ఎస్.పి హిమవతి తదితరులు జైలులో ఖైదీల కు ఇస్తున్న శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, ఖైదీలు తయారు చేసిన బీరువాలను, టేబుల్స్, కుర్చీలు, మంచాలు, స్టడీ చైర్స్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్‌ఎస్.పిహిమవతి,అడిషనల్ జైలుసూపరింటెండెంట్ మహేశ్ బాబు, జైలు సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్దే లక్ష్యం: ఎంపీ

రూ.85 లక్షలతో 34వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు:నెల్లూరు గ్రామీణ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రణాళి కను రూపొందించామని దానికి తగ్గట్టుగానే నేడు రూరల్ నియోజ కవర్గంలో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికైనా శరవేగంతో పరుగులు తీస్తున్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యు లు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రూరల్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల్లో భాగం గా సోమవారం 34వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ప్రగతిన గర్‌లో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు, ముస్లిం స్మశానవాటిక అభివృద్ధికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళ్లులు

-కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు మండలం కొండి కందుకూరు గ్రామపంచాయతీ సచివాలయంలో గాంధీ జయంతి కార్యక్రమంలో సర్పంచు బ్రహ్మయ్య మాట్లాడు తూజాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రప టానికి పూలమాలవేసి, నివాళులర్పించి, దేశానికి ఆయన చేసిన త్యాగాలను సేవలను గుర్తు చేశారు ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రషీద్, సచివాలయ సెక్రెటరీ రాంబాబు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో ప్రభుత్వం కార్యలయలలో సచివాలయాలలో,పాఠశాలలోమహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర - రాపూరు: మహాత్మా గాంధీ జయంతి కి ఘననివాళు లు రాపూరు మండల ప్రభుత్వ కార్యాల యాల్లో, సచివాల యాలలో,పాఠశాలలో ,మహాత్మాగాం ధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడి ఓ అప్పాజీ అద్వార్యాన మహా త్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎంపిటిసి కుమ్మరి గుంట ప్రసన్న, మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖులు నల్లవడ్ల వేంకటర మణారెడ్డి, మండల జెసిఎస్ ఇం చార్జీ దందోలు నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి పొలం రెడ్డి పెంచ లరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ చం ద్రా,వైఎస్ఆర్ సిపినాయకులు పుట్టాం రెడ్డి కృష్ణారెడ్డి, పోల య్య, నాయకులు, మండలకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసి ల్దార్ కార్యాల యంలో తాహసిల్దార్ మహాత్మా గాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు రెవెన్యు సిబ్బంది పాల్గొ న్నారు. రాపూరు సచివాలయం 1లో పంచాయ తీ సర్పంచ్ భూపతి జయమ్మ, కార్యదర్శి శ్రీనివాసులు, సచి వాల యం కన్వీనర్ సయ్యద్ అరీఫా మహాత్మాగాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు వీరితో పాటు ఎపి ఓ సుబ్బా రాయుడు,ఈద్గా కమి టీ చెర్మన్ పఠాన్ బాబు,వార్డు సభ్యు లు చిన్న మస్తాన్ సచివా లయం సిబ్బంది, మహాత్మాగాంధీకి ఘన నివాళులర్పించారు. రాపూరులోని ప్రభుత్వ సివికే జూనియర్ కళాశాలలో మహా త్మా గాంధీ విగ్రహానికి బిజెపి మండలాధ్యక్షులు దూడల పెంచలయ్య అద్వార్యంలో ఆదిరెడ్డినరికే శివ,కరిపం సుబ్రమణ్యం, కరిపం వెంకట్రాది, వంగపెట్టిపెం చలయ్య,కృపా వతి,పాలెపుశీనుగాంధీ విగ్రాహనికిపూలమాలవేసినివాళలర్పించారు.

జగన్ తప్పులను ఎత్తిచూపిన వారికిపై కేసులా

విశాలాంధ్ర - ముత్తుకూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి చేస్తున్న తప్పులను, మోసాలను ప్రజల కు తెలియజేసిన వారిపై కేసులు పెట్టడం విచారకరమని టిడిపి మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పార్ల మెంట్ ఇంచార్జ్ అజీజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవి చంద్ర, రాష్ట్ర పరిశ్రమల మాజీ చైర్మన్ కృష్ణ య్య విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సహజ వనరు లను మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి దోచేసుకుంటూ తనఅను చరు లకు సైతం దోచు కునే విధంగా సహకరిస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ పరిక రాలే కొనలేదని అని చెప్పిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆది శంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పా టుచేసిన పరికరాలను అలాగే అక్కడ విద్య అభ్యసిం చినవారు ఎంతమంది ఉద్యోగాల్లో ఉన్నారో అన్న విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంద`న్నారు. రాష్ట్రపరిశ్రమల మాజీ చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ చంద్ర`బాబు నాయుడు హయంలో అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చా యని అందులో అనేకమంది ఉపాధి అవకాశాలు పొందిన విష యం అందరికి తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తు కూరు, తోటపల్లి గూడూరు, వెంకటాచలం, మనుబోలు, పొదల కూరు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ శివప్రసాద్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వాతంత్రం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరిం చుకున్నారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు గుమ్మా రవీంద్ర సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధం చేయాలి

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం:జాతిపిత మహాత్మా గాంధీ జయ ంతి సందర్భంగా బుచ్చి రెడ్డిపాలెం లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్యపానం నిషేధం చేయాలని గాంధీ మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం సమ ర్పిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయ కులు ఇనుగోరు బాల య్య, .బిజెపి జిల్లా కార్యదర్శి కాషా శ్రీనివాసులు బిజెపి మం డల అధ్యక్షులు గండి రఘురామయ్య గమ్యం పెంచల ప్రసాద్, ,మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నల్లు కామేశ్వరమ్మగ, మోర్చా జిల్లా ఉపాధ్య క్షులు గోళ్ల నర్సింహులు , సీనియర్, నాయ కులు ఇనుగురు బాల య్య , జల్లి పెంచలయ్య మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కానీ సిరి సీనయ్య, మండల కార్యదర్శి గాదం శెట్టి సురేష్ , బీజేవైఎం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తానా మణికంఠ ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శినీలవెం కటేశ్వర్లు,కాసావెంకట్ నాగార్జున,కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దిలేశ్వరకోన కొలనులో ఈతకెళ్ళి యువకుడు మృతి

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు రాజంపేట రోడ్డు రాపూరు కి 7 కిలో మీటర్లలో రోడ్డు నుండి 3 కిలో మీటర్ల అడవిలో జలపాత కొలను ప్రక్కనే వెలసి యున్న సిద్దలయ్య(శివుడు) స్వామి దే వస్థా నంను చూసేందుకు ఆది వారం బిటెక్ విద్యార్థులు 14 మంది రావడం కొలను లో ఈత కు వెళ్ళి పొంగలూరు మ నోజ్ అనే యువకుడు, ఈతకెళ్లితిరిగి రాకపోవడంతో రాపూరు పోలీస్‌స్టేషన్ కు సమాచారం రావ డంతో సిఐ ప్రభాకర్,ఎస్ఐ మా ల్యాద్రి, ఎఎస్ఐ వేంకటేశ్వరావు సంఘట స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బం దితో ,గజ ఈతగాళ్ళతో నీటిలో గాలింపు చర్యలు చేప ట్టారు చీకటి పడడంతో సోమ వారం గాలింపు చర్యల్లోగల్లంతై న యువ కుడు చనిపోయిన బాడీని బయటకు తీసి రాపూ రు ప్రభుత్వ వైద్యశాలకు తర లించారు.రాపూరు ఎస్ఐ మా ల్యాద్రి వివరాలు తెలియజెస్తు మృతి చెందిన యువకుడుఅల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామా నికి చెందిన మనోజ్ (21) గా గుర్తించినట్టు తెలిపారు, గల్లంతైన యువ కుడు బీటెక్ 3 వ సంవత్సరం చదువుతు న్నాడనిజలపాతం చూసేందుకు వచ్చిన 14 మంది బీటెక్ విద్యా ర్థులలో, మనోజ్ మృతి చెందాడని,సోమవారం ఉదయం 9 గంటలకు మృతుని బాడిని వెలికితీసి ప్రభుత్వ వైద్యశాలకు త రలించి పోస్ట్ మార్టన్ చెసి బాడిని కుటుంబ సభ్యులకు అప్ప గించి కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నామని తెలియజెసారు.

మహాత్మా గాంధీ ఆశయాలు ఆదర్శం

-జయంతి వేడుకలో సిపిఐ ఘన నివాళులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: భారత దేశ స్వాతంత్రం కోసం అహిం సా మార్గంలో పోరాడిన మహోన్నత వ్యక్తి, జాతిపిత మహా త్మా గాంధీ అని సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ కొనియాడారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ కూడలి వద్దనున్న, గాంధీ విగ్రహానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుత మార్గాన దేశ స్వాతంత్రానికి పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీ అని అన్నారు. దేశ ప్రజలకు మార్గ నిర్దేశం చేసిన వ్యక్తి ఆయన అన్నారు. స్వాతంత్రం రావడానికి ముఖ్య కారకులు గాంధీజీ అని అన్నారు. నేటి సమాజంలో మనిషి ఆదర్శంగా ఎలా జీవించాలో, అప్పట్లో ఆయన జీవన జీవనశైలి ఉండేదని అన్నారు. ఆయన్ని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ మహాత్ముని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు షాన్ వాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నా మాట్లాడుతూ సత్యం, అహింసలతో ఆయుధాలుగా మలుచుకొని స్వాతంత్రాన్ని మహాత్మా గాంధీ సాధించారని అన్నారు. శాంతి మార్గంలో ప్రపంచానికి స్ఫూర్తిదాయకుడు మహాత్మా అని, ఆయన ఆశయాలు నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు కందుకూరు నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ,ఆర్యవైశ్య సంగం నాయకులు మురారిశెట్టి శ్రీకాంత్, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు చీదెండ్ల వేణుగోపాలరావు, ఆర్య వైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కోట నరసింహం, కోశాధికారి కనమర్ల పూడి మురళి, వైస్ ప్రెసిడెంట్ బొగ్గవరపు నరసింహం, శివాల యం చైర్మన్ మొదడుగు నరసింహం,గుర్రం అల్లురయ్య, తుమ్మ పూడి సుబ్బయ్య,యాదాల శ్రీనివాసులు,చేగు శేషారావు,తాళ్లూరి వెంకన్న ,కాకుమాని బ్రహ్మం, అమ్మ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బి వి రమణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - రాపూరు: మహాత్మా గాంధీ జయంతి సంద ర్భంగా ప్రముఖ రాజకీయ పాప కన్ను కుటుంబ సభ్యులు మం డల స్థాని కులు ఎఎంసి మాజీ చెర్మన్ పాపకన్న మధుసూధన్ రెడ్డి, రాపూరు మండల వైఎస్ ఆర్ సిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘననివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారుమాట్లాడుతు సత్యం,శాంతి, అహిం సలే చరిత్రపై చెరగని సంతకం చేసిన జాతిపిత దేశంలో మార్పు కోరు కుంటే మొదట అది నీ నుం డి ప్రారంభం కావాలనీ ,ఎంత గొప్పగా జీవించామో నీ చేతులు చెప్పాలి,ఎంత గొప్పగా మరణిం చావో ఇతరులు చెప్పాలనీ, నీ ఆలోచనలు ఎప్పుడూ ఉన్నతం గా ఉండాలి ఎందుకంటే నీఆలో చనలు నీ మాటల్లో ప్రతి బింబి స్తాయి అని జాతికి ప్రబోధిం చిన జాతిపిత అని, సత్యా గ్రహమే ఆయుధంగా అహింసా మార్గం లో పోరాడి తెల్లదోరలను తరి మి కొట్టిన భారత జాతిపిత మహాత్మా గాంధీ జయం తి సం ద ర్భంగా ఆ మహనీ యుడికి ఘనంగా నివాళులర్పించామని తెలియజేసారు.

గాంధీజి ఆశయాలతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహు దూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా సోమవారం నావల్ (ఎన్ సిసి) ఆధ్వర్యంలో విద్యా ర్థులు వేడుకను ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాం తాల నుంచి విద్యా ర్థులు స్థానిక ట్రంక్ రోడ్ లోని గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రద ర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సిసి అధికారులు నరేంద్రబాబు, నాగరాజులు మాట్లాడుతూ మహోన్నత వ్యక్తుల ఆశయాలతో ఉన్నత శిఖరా లను చేరుకోవాలని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తుల ఆశయాలు నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని అన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో నివాళులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో, సోమవారం స్థానిక గాంధీ బొమ్మ కూడలి వద్దనున్న మహాత్మా గాంధీ విగ్ర హానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డిలు మాట్లాడారు. నేటి యువత గొప్ప వ్యక్తుల ఆదర్శాన్ని తీసుకొని దేశ ఖ్యాతిని నలుమూలల చాటాల న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిడతల రమేష్, యశ్వంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

విశాలాంధ్ర - ముత్తుకూరు : మండలంలోని కప్పల దరువులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ద్వారాలు పగులుగొట్టి ఉండిరి ఎత్తుకొని వెళ్లడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యా దు చేశామని తెలిపారు. హుండీని తీసుకుని వెళ్లి ఆలయం పక్కనే ఉన్న పంట పొలాల్లో పగులుగొట్టి అందులోని సుమారు 5000 రూపాయలు నగదును ఎత్తుకెళ్లారని వారు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివకృష్ణారెడ్డి సంఘటనా స్థలాన్నిచేరుకొని కేసునమోదు చేసి దర్యాప్ చేస్తున్నారని తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

-సేవ్ జర్నలిజం పేరుతో నిరసన
-గాంధీ విగ్రహం వద్ద ఉంచిన వినతి పత్రం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనిడిమాండ్‌చేస్తూ, జిల్లాలోని జర్నలిస్టుల నాయకులు డిమాండ్ చేశారు. ఐజేయు ఆదేశాల మేరకు ఏపీ యూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం సేవ్ జర్న లిజం డేను స్థానిక గాంధీబొమ్మ వద్ద నిర్వహించారు. తొలుత గాంధీజయంతి సందర్భంగా జర్నలిస్ట్‌నాయకులు, జర్నలి స్టులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం సమస్యలపై పరిష్కారాన్ని కోరుతూ విగ్ర హంవద్ద వినతిపత్రాన్ని ఉంచారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ జర్నలిస్టు నాయకులు దేశవ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సేవ్ జర్నలిస్ట్ డే నిర్వహి స్తున్నా రని తెలిపారు. యాజమాన్యం మార్పులతో పత్రిక స్వేచ్ఛ తగ్గిపోయిందని, విలేకరులపై ఒత్తిడి పెరిగిందని వర్కింగ్ జర్న లిస్ట్ చట్టం రద్దు వేజ్‌బోర్డు రద్దు దురదృష్టకరమన్నారు. సోషల్ మీడియా విస్తరణతో కొత్త సవాళ్ల ఎదురవుతున్నా యని అన్నారు. జర్నలిస్టు సంఖ్య పెరిగిన మన రాష్ట్రంలో అర్హు లైన 12000 మంది జర్నలిస్టు లకు అక్రిడిటేషన్లు నిరాక రించడం బాధాకరమన్నారు. కరొనాతో మృతిచెందిన జర్న లిస్టులకు ఐదు లక్షల ఎక్స్రేషియా మంజూరు చేస్తా మని జీవో ఇచ్చిన అనంతరం కూడా, ఆనిధులు విడుదల చేయ లేదని వారు విమర్శించారు. తక్షణమే ఆనిధులు విడుదల చేయాలనిడిమాండ్‌చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టంతేవాలని, రైల్వేలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసు లను పునరుద్ధరించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయా లని డిమాండ్‌చేశారు. జర్నలిస్టుల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలుతక్షణమే చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజేరాష్ట్రకార్యదర్శి ఏ.జయ ప్రకాష్, జిల్లా అధ్యక్షులు వల్లూరు వెంకటేశ్వర్లు, ఎలక్ట్రా నిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రమేష్,సామ్న జిల్లా అధ్య క్షులు,రామమూర్తి,సహాయకార్యదర్శినరేంద్ర, కోశాధికారి హనోక్, సభ్యులు ప్రతాప్,నర్సింహులు సామ్నా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు .గోపినాథ్, జర్నలిస్టులు శేఖర్‌బాబు, జ్యోతి చౌదరి పాల్గొన్నారు

చిన్నారి ఆపరేషన్‌కు సాయం కోసం
ఎదురుచూపు

విశాలాంధ్ర-మర్రిపాడు: ఓ చిన్నారికి పెద్ద కష్టం వచ్చింది. నెలరోజులుగా ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టా డుతోంది. మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి గ్రామానికి చెందిన రమేష్,రత్నమ్మల కుమార్తె బిందు శ్రీ గత నెలలో మైదుకూరు దగ్గర జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మెదడులో రక్తనాళాలు దెబ్బతిని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందు తోంది. నిరుపేదలయిన తల్లిదండ్రులు ఇప్పటికే అప్పు చేసి ఇరవై లక్షలు పైగా ఖర్చు పెట్టి వైద్యం చేయించారు. అయిన ప్పటికీ ఇంకా కోలుకోలేదు. ఇప్పుడు మళ్ళీ ఆపరేషన్ చేయాలని దాదాపుగా పన్నెండు లక్షలు పైగా ఖర్చు అవుతుందని తల్లిదండ్రులకు డాక్టర్లు తెలియజేశారు. వైద్యం చేయిం చడానికి ఆర్థిక స్థోమత లేక తల్లిదండ్రులు దిక్కు తెలియని స్థితిలో సాయం కోసం ఎదురు చూస్తున్నారు.దాతలు ముందుకు వచ్చి చిన్నారి ప్రాణం నిలబెట్టడానికి సహాయం చేయవలసిందిగా వేడుకుంటున్నారు

గాంధీజీకి నివాళులు అర్పించిన ఎంపీపి

విశాలాంధ్ర - రాపూరు:మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దక్కిలి మండలపరిషత్ కార్యాలయం నందు గాంధీ విగ్రహం న కు మండల ప్రజా పరిషత్ అధ్య క్షులు గోనా రాజశేఖర్ పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు, బావాలు, సిద్ధాంతాలు ఎందరికో స్ఫూర్తిగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో దేవులపల్లి మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు మాధమాలలక్ష్మి నారాయణ రెడ్డి, మండల పరిషత్ కార్యాల యం సీనియర్ అసిస్టెంట్ సిరాజ్, వెల్లంపల్లి ఎస్ టి సి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు దూడల పెంచలయ్య, ఎంఈఓ ఆఫీస్ మెసెంజర్ దేశిరెడ్డి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి పాలవల్లి

---- కన్వీనర్‌గా పాలవల్లి నియామకంపై హర్షం ----

విశాలాంధ్ర - జలదంకి: జలదంకి మండల ప్రజలకు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, నాయకులకు అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి పాలవల్లి మాల కొండారెడ్డి అని జలదంకి మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. శనివారం జలదంకి మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా పాలవల్లి మాల కొండ రెడ్డి నియామకం జరిగిందనే విషయం తెలియడంతో పార్టీ నాయ కులలో, మండల ప్రజలలో హర్షం వ్యక్తం అవుతోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి, వైఎస ఆర్సిపి ఆవిర్భావం వరకు, వైఎస్ఆర్సిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేంతవరకు పాలవల్లి మండల పార్టీకి చేసిన సేవలు ఎన లేనివి అని అంటారు. ఎంపీటీసీ ,సర్పంచ్ ఎన్నికల సమయంలో అప్పటి కన్వీనర్ తో కలసి అత్యధిక ఎంపీటీసీ స్థానాలు, సర్పంచ్ లు ఏకగ్రీవమైనందుకు కృషి చేశారు. కన్వీనర్లు ఎవరైనా కూడా అందరితో కలిసి పోతూ, పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ, నియోజకవర్గ నేతల కనుసన్నల్లో, మండల పార్టీ నేతల అభిమానాన్ని చూరగొంటూ ఎప్పుడు ముందుకు వెళుతుంటారు. పాలవల్లి సొంత పంచాయతీ అన్నవరం లో తనదైన శైలి లో ప్రజలకు సేవలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ క్రమంలో మెజార్టీ నాయకులు పాలవల్లి మాలకొండ రెడ్డి కన్వీనర్ అయితేనే పార్టీ అభివృద్ధి తో పాటు వచ్చే ఎన్నికలలో మెజార్టీ వస్తుందని తెలియజేయడంతో పాలవల్లి మాలకొండ రెడ్డికి మండల పార్టీ పగ్గాలు ఇచ్చినట్లు సమాచారం.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసినపరిటాల వీరాస్వామి

విశాలాంధ్ర - లింగసముద్రం : నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్సీపీ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ (జలధార)మరియు మొగిలిచర్ల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానిం చిన వలేటివారిపాలెం మండలవైఎస్ ఆర్సీపీ అధ్యక్షులు పరిటాల వీరాస్వా మి ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పరిటాల వీరాస్వామిని పరిచయం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తారని మరియు కందుకూరు శాసనసభ్యులుగా మానుగుంట మహీధర్ రెడ్డి పోటీ చేస్తారని వారికి వలేటివారిపాలెం మండలం తరుపున మనందరం భారీగా మద్ధతు తెలపాలని కోరారు.

విశ్వసాయిలో గాంధీ జయంతి వేడుక

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నగరంలోని మాగుంటలేఔట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో సోమవారం, జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిల వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసే మహోన్నత వ్యక్తులలో మహా త్మా గాంధీ ఒకరని అన్నారు. సత్యం, అహింస అనే నినాదంతో స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ అన్నారు. రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడల్లాడించిన వ్యక్తి గాంధీ అన్నారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం భారతదేశానికి రెండో ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి అని అన్నారు. జై జవాన్..జై కిసాన్ అనే నినాదంతో ప్రజల గుండెల్లో లాల్ బహుదూర్ శాస్త్రి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అ కళాశాల డైరెక్టర్ జి. కృష్ణమోహన్ రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

భరతజాతి గుండె చప్పుడు మహాత్మా గాంధీ: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకొని భారతావని స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసంపోరాడినమహా త్ముడుగాంధీజీ మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల అడుగుజాడల్లో నడుద్దాం.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యస్థాపనకు కృషి చేస్తున్న సీఎం జగన్మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతుల సందర్భంగా వై. యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నివాళులర్పించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యము, అహింస లు గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలని,సహాయ నిరాకరణ, సత్యా గ్రహము ఆయన ఆయుధాలని, కొళాయికట్టి , చేత కర్ర పట్టి ,నూలు ఒడికి, మురికి వాడలు శుభ్రం చేసి,అన్నీ మతాలు ఒక్కటేనని చాటి చెప్పి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పాల నకుచమరగీతం పాడారన్నారు.ప్రపంచమంతటా గాంధీజీ విగ్రహాలున్నాయి. లాల్ బహదూర్ శాస్త్రి దేశ రెండవ ప్రధానిగా భారతీ యుల హృదయాలలో నిలిచిన అమర జీవి అని అన్నారు. అత శత్రువుగా పేరు పొందిన ఆయననే పదవులు వరించాయ న్నారు.ఆ మహనీయుల దేశభక్తి,చిత్తశుద్ధి, నిజాయితీ ,సేవా భావాలు అందరికీ ఆదర్శం కావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికోరారు.గాంధీజీ కలలు కన్నగ్రామస్వరాజ్యానికిసీఎంజగన్ కృషిచేస్తున్నారన్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ప్రారంభించబడి నాలుగేళ్ళు పూర్త యిందని,ఈ సచివాలయ వ్యవస్థ , వాలంటీర్ల వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి , డిప్యూటీ మేయర్ రూప కుమార్ యాదవ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కోశాధికారి కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి , జిల్లా లీగల్‌సెల్‌అధ్యక్షుడుమురళీధర్‌రెడ్డి,వేంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మహాత్మునిని నివాళులర్పించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భ ంగా బాపూజీ చిత్రపటానికి మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ నేతలు తాళ్లపాక రమేష్‌రెడ్డి, తాళ్లపాక అనూరాధ ,విజేత రెడ్డి తదితర ముఖ్య నేతలు పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరి ముల్లా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివా సు లురెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర నాయకులు జెడ్ శివ ప్రసాద్, టీడీపీనాయకులుకువ్వారపు బాలాజీ, తిరుమల నాయుడు,జహీర్, అన్నంగి ప్రసాద్,గణేష్ తదితర ముఖ్య నేతలు,కార్యకర్తలు,మహిళానాయకురాళ్లుపాల్గొన్నారు.

మాట్లాడే స్వేచ్ఛను కూడా వైసీపీ హరిస్తోంది

- మాజీమంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి మద్ధతుగా నెల్లూరులో రిలే దీక్షలు జరుగుతున్నాయి. గాంధీజయంతి సందర్భంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టగా దీక్షాశిబిరంలోని నేతలకు నిమ్మరసం ఇచ్చి మాజీమంత్రి పొంగూరు నారాయణ విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీమార్గంలో టీడీపీ నేతలంతా చంద్రబాబుకి మద్ధతుగా దీక్షలు చేశారని తెలిపారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వ పాలన బ్రిటీషర్లను తలపిస్తోందని ఆయన ఆరోపించారు. ఆఖరికి మాట్లాడే స్వేచ్ఛను కూడా వైసీపీ హరిస్తోందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని చెప్పిన ఆయన.... కడిగిన ముత్యంలాగా చంద్రబాబు జైలు నుంచి బయటికి వస్తారని చెప్పారు. న్యాయస్థానాలపై అందరికీ నమ్మకం ఉందని అన్నారు.

రాష్ట్రమంతా నేరాలు, ఘోరాలే

సైకోను భరించే శక్తి ప్రజలకిక లేదు

బాబుకోసం శాంతియుతంగానే నిరసనలు : ఇంటూరి నాగేశ్వరరావు

రిలేదీక్షలకు భారీగా హాజరైన మహిళలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా జైలు నుంచి విడుదల అయ్యేవరకు, మహాత్మా గాంధీ చూపిన బాటలో శాంతి యుతంగానే నిరసనలు కొనసాగిస్తామని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా, నారా భువనేశ్వరి చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా, కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్ద సోమ వారం రిలే నిరాహార దీక్షలు నిర్వహిం చారు. గాంధీ జయంతిని పురస్కరిం చుకుని ముందుగా ఆయన చిత్రపటానికి నాగేశ్వరరావు పూలమాలవేసి నివా ళులర్పించారు. నియోజవర్గంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు, పార్టీ నాయకులు కార్య కర్తలు దీక్షలకు తరలివచ్చారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్షలు కొనసా గాయి. దీక్ష ముగింపు సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని చంద్రబాబు నాయుడు కొనసాగిస్తే, నిధులన్నీ దారి మళ్ళించి పంచాయతీ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశాడని విమర్శి ంచారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా నేరా లు ఘోరాలే కనిపి స్తున్నాయని, అవినీతిలో జగన్ రికార్డ్ సృష్టించారని ఎద్దేవా చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు గారు, తెలుగు రాష్ట్రాల్లో ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఈ వర్గాల ప్రజలకు ఉత్తమ పాలన అందించారని నాగేశ్వరరావు గుర్తు చేశారు. అలాంటి చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారంటూ జైలుకు పంపించారని, ప్రజలెవరూ ఆ ఆరోపణలను నమ్మడం లేదన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్య క్షులు జనిగర్ల నాగ రాజు, పార్టీ సీనియర్ నాయకులు ఘట్టమనేని చెంచురా మయ్య, కంద్రా మాల్యాద్రి, చెరువుపల్లి మాల్యాద్రి, పలువురు మహిళా నేతలు దీక్షా శిబిర ంలో మాట్లాడా రు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటి వారిపాలెం మం డలం పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్య క్షులు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నాయకులు కంద్రా మాల్యాద్రి, ఘట్టమనేని చెంచురామయ్య, చెరువు పల్లి మాల్యాద్రి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, కల్లూరి వెంకటేశ్వర్లు, వద్దెళ్ళ రవిచంద్ర, ముచ్చు వేణు, పులి నాగ రాజు, చుండూరి శ్రీను, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, మచ్చా మనోహర్, గుమ్మా శివ, మహిళా నాయకులు బత్తిన ఆదెమ్మ, అల్లం సుమతి, ముచ్చు లక్ష్మీరా జ్యం, మన్నం శైలజ, కల్లూరి శైలజ, సింగమనేని పద్మ, చెరువుపల్లి లక్ష్మీదేవి, దార్ల యలమందమ్మ, అత్తంటి శ్రీలక్ష్మి, శ్యామల, రావి సరిత, మల్లవరపు సీత, కంసాని మయూరి, పి.కుమారి, కే సౌజన్య, యం. అన్నపూర్ణ, యం. లక్ష్మీకాంతం, ఎం. అన సూర్య, బుజ్జమ్మ, రాధమ్మ ఎస్తేరమ్మ, షేక్ రసూల్ బి, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

5వ తేదీ జరగనున్న డిగ్రీ ఇన్ స్టంట్ పరీక్షలను అడ్డుకుంటాం

- ఏబీవీపీ కావలి నగర కార్యదర్శి మనువర్ధన్

విశాలాంధ్ర - కావలి: డిగ్రీ 2, 4 సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయకుండానే ఈనెల 5వ తేదీ నుండి డిగ్రీ ఇన్ స్టంట్ పరీక్షలు నిర్వహించడం సరైనది కాదని, దీనివలన అనేక మంది విద్యార్థులు నష్టపోతారని తక్షణమే పోస్ట్ ఫోన్ చేయాలని ఎబివిపి కావలి కార్యదర్శి మనువర్ధన్ ఓ ప్రకటనలో అధికారులను కోరారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు ఎంతో అన్యాయం చేస్తున్నారని వారు తెలియచేశారు. అక్టోబర్ 5వ తేదీ నుండి ఇన్స్టెంట్ పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని 2, 4 సప్లమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేయకుండా ఏ విధంగా మీరు ఇన్స్టాంట్ పరీక్షలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఎన్నడూ లేనివిధంగా యూనివర్సిటీ అధికారులు ఈ సంవత్సరం ఇలా నిర్వహించడాన్ని ఏబీవీపీ ఖండిస్తోందని, జిల్లా వ్యాప్తంగా ఎందరో విద్యార్థులు నష్టపోతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని 2, 4 సప్లమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసిన తర్వాత ఇన్స్టెంట్ పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ విషయంపై పలుమార్లు యూనివర్సిటీ అధికారులకు తెలియజేసిన వారు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడాన్ని ఖండించారు. ఇదే మొండి వైఖరి గాని కొనసాగించి యూనివర్సిటీ అధికారులు అక్టోబర్ 5 నుండి ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహిస్తే జిల్లా వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నష్టపోయిన విద్యార్థులను కలుపుకొని ఆ పరీక్షలను అడ్డుకోవడానికి కూడా వెనకడబోమని వారు హెచ్చరించారు.

సచివాలయ వ్యవస్థకు నాలుగేళ్లు

భారీ కేక్ కట్ చేసిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు

శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ , మేయర్



విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ :సచివాలయ వ్యవస్థ ఏర్పడి నాలుగేళ్లు అయిన సందర్భంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఆవరణలో సోమవారం భారీ కేక్ కట్ చేశారు. కమిషనర్ వికాస్ మర్మత్, మేయర్ స్రవంతి జయవర్ధన్ పాల్గొని కేక్ కట్ చేసి సచివాలయ సిబ్బందికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీ జయంతి నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించి అమలు చేసిన సచివాలయ వ్యవస్థ 4 సంవత్సరాలు పూర్తయిం దని తెలిపారు. కార్యదర్శులు, వాలంటీర్లకు కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయ సిబ్బంది బాధ్యతాయు తంగా పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిం చాలని పిలుపునిచ్చారు. మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడు తూ గ్రామ స్వరాజ్య స్థాపనకై గాంధీజీ చూపిన బాటలో ముఖ్య మంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో రూపుదిద్దుకున్న సచివాలయ వ్యవస్థ దేశంలో ఆదర్శవంతంగా నిలిచిందని అన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లి హరీష్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థకు దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ఖ్యాతి లభించిందని అన్నారు. అధి కారుల చొరవతో సచివాలయ సిబ్బంది సమస్యలు పరిష్కారం అవుతు న్నా యని ప్రశంసించారు.. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ య్యాయని పేర్కొ న్నారు. సచి వాల వ్యవస్థ ద్వారా లక్షల మందికి ఉద్యోగ అవకా శాలు కల్పిం చిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుం దన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మల్లంపూడి సతీష్ రెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షుడు బాలరాజు, కార్పొరేషన్ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలు నేటి యువతకి స్ఫూర్తిదాయకం: సుందరరామిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్థానిక దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో గాంధీజీ 154వ జయంతి వేడుకలు చరిత్ర అధ్యాపకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి.గిరి అధ్యక్షత వహించారు. వీరు మాట్లాడుతూ గాంధీజీ జీవితం, ఆశయాలు అధ్యయనం చేసినట్లయితే నేటి యువతకు అవి స్ఫూర్తి నింపుతాయని పేర్కొన్నారు. నెల్సన్ మండేలా, ఆల్బర్ట్ ఐన్ స్టీన్ వంటి ప్రముఖ వ్యక్తులు గాంధీజీ ఆశయాలను అనుసరించారని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ లాయర్ గాంధేయవాది సుందరరామిరెడ్డి మాట్లాడుతూ జాతిపిత అయినటువంటి గాంధీజీ సత్యం,అహింసలను తన సిద్ధాంతాలుగా చేసుకొని సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ఆయుధాలుగా ప్రజలను ఉత్తేజితులను చేసి, స్వతంత్ర భారత స్వప్నాన్ని సాకారం చేయడంలో సఫలమయ్యారని తెలిపారు. ఈ దిశగా గాంధీజీ నడవడంలో వారిని ప్రభావితం చేసిన భగవద్గీత ప్రతి ఇంట్లో ఉండాల్సిన గ్రంథమని చెప్పారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జవహర్ భారతి కళాశాల చరిత్ర శాస్త్ర విభాగాధిపతి డా. జె. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జాతినిసమైక్యపరిచి స్వాతం త్రోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో గాంధీ ఎంచుకున్న అహింసా మార్గాన్ని గురించి గాంధీజీ జీవితాన్ని ప్రభావితం చేసిన అనేక సంఘటనల గురించి వివరించారు. సుభాష్ చంద్రబోస్ కి, అంబేద్కర్ కు, గాంధీకి అభిప్రాయ భేదాలు తప్ప ఎటువంటి వ్యక్తిగత భేదాలు లేవని గాంధీజీని మొదటగా జాతిపితగా సంభోదించింది సుభాష్ చంద్రబోసేనని తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసినగూడూరు లక్ష్మీ మాట్లాడుతూ ఈ శతాబ్దంలో మానవాళిని గాంధీజీ అంతగా ప్రభావి తం చేసిన మరొక నాయకుడు లేడంటే అతిశయోక్తి లేదని అన్నారు. మహిళల హక్కుల కోసం, అంటరానితనం నిర్మూలన కోసం మతాలకతీతంగా పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర శాస్త్ర అధ్యాపకులు డా. శ్రావణ్ కుమార్,జాన్ సాహెబ్ గాంధీజీ జీవిత సమగ్ర విశేషాలను తెలుపుతూ విద్యార్థులచేత నాటకాలను, వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలను ప్రదర్శింపజేశారు. ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. హిందీ అధ్యాపకులు డా. ఎస్. సురేంద్ర ఆలపించిన గీతం, విద్యార్థులు ఆలపించిన గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కృష్ణ కృతిక, సుమల వ్యాఖ్యానాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర - కావలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రశ్నించే వారిపై సిబిఐ, ఈడి దాడులు చేయిస్తున్నారని, రాష్ట్రంలో పోలీసు రాజ్యాంగం నడుస్తు ందని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం కావలి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి మాత్రమే కాకుండా, లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదినం కూడా ఈరోజు కావడం విశేషమన్నారు. గాంధీని చంపిన గాడ్సే కు బిజెపి, ఆర్ఎస్ఎస్ గుడులు కట్టాయని విమర్శించారు. మహాత్మా గాంధీ త్యాగఫలమే స్వాతంత్ర్యమని, కానీ ప్రస్తుత ప్రభుత్వాల్లో స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందడం లేదన్నారు. అధికారంలోకి వస్తే 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ మోసం చేశారని విమర్శించారు. రైతుల, కార్మికుల, ప్రజల కష్టాలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పట్టడం లేదన్నారు. కులాలను, మతాలను రెచ్చగొడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అధికారం నుండి దింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోప్పార్తి నాగరాజు, మల్లి అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ)అధికారులు దాడులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరులో ఏపీసిఎల్‌సి ప్రధాన కార్యదర్శి ఎల్లంకి వెంకటేశ్వర్లు నివాసంపై ఎన్ఐఏ దాడులు పౌర హక్కుల ఉద్యమంలో కీలకంగా పనిచేస్తున్న ఎల్లంకి వెంకటేశ్వర్లు.

నెల్లూరులో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. స్థానిక ఉస్మాన్ సాహెబ్ పేటలోని పౌర హక్కుల సంఘం (ఏపీసీఎల్ సి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంకి వెంకటే శ్వర్లు నివాసం వద్దకు ఎన్ఐఏ టీం చేరుకొని తనిఖీలు చేపట్టింది. గత రెండు దశాబ్దాలుగా అణగారిన వర్గాల పక్షాన నిలబడి పౌర హక్కుల ఉద్యమంలో ఎల్లంకి వెంకటేశ్వర్లు క్రియాశీలకంగా పనిచేస్తు న్నారు. నెల్లూరు జిల్లాలో అనేక ఉద్య మాల్లో భాగస్వాములుగా వామపక్ష పార్టీలతో కలిసి పనిచేస్తూ పౌర హక్కుల ప్రజలను నిరంతరం చైతన్యం చేయడంలో ఎల్లంకి వెంకటే శ్వర్లు ముందు వరుసలో ఉన్నారు. ప్రజా గొంతుకుని వినిపిం చడంలో హక్కుల గురించి మాట్లా డడంలో ముందున్న ఎల్లంకి వెంకటేశ్వర్లపై గత కొంతకాలంగా ఎన్ఐఏ టీం నిఘా ఏర్పాటు చేసి సోమవారం ఉదయం నుంచి తనిఖీలు చేపట్టింది. అలాగే నెల్లూరు ఫతే ఖాన్ పేటలోని అన్నపూ ర్ణమ్మ, అనూష నివాసంలో అడుగడుగున సోదాలు నిర్వహిస్తున్న ఎన్ఐ ఏబృందంనెల్లూరు నగరాన్ని జల్లెడ పడుతున్న పడుతున్నారు.

నిరసన కార్యక్రమానికి సంఘీబావం తెలిపిన కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కావలి సోమవారం టీడీపీ కార్యాలయంలో 19వ రోజు సత్యమేవ జయతి నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షకు టీడీపీ నాయకులు, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్ముడి జయంతి రోజు నిరసన తెలియజేయడం బాధగా ఉందన్నారు. 14 సంవత్సరాల సుదీర్ఘ ముఖ్యమంత్రి, మచ్చలేని నేత చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ప్రపంచాది దేశాల అధిపతులతో గుర్తింపు ఉన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు వైసిపి కక్ష సాధింపులో భాగమేనన్నారు. అక్రమ అరెస్టు లో చంద్రబాబు ను అరెస్టు చేయడం బాధాకరమన్నారు. వైసిపి ప్రభుత్వం గెలిచే అవకాశం లేదని తెలిసి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. త్వరలోనే చంద్రబాబు జైలు నుండి బయటకు వస్తాడని ఆయన తెలిపారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర - కావలి : తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు టైలరింగ్ శిక్షణ పొంది తద్వారా స్వయం ఉపాధి పొందవచ్చునని అన్నారు. అట్టి శిక్షణ కార్యక్ర మం పెన్షనర్స్ అసోసియేషన్ చేపట్టి నందులకు వారికి అభినందనలు తెలిపారు. బాగా శిక్షణ పొందిన పదిమంది పేదవారికి పది కుట్టు మిషన్లు వితరణ చేస్తానని ఆయన ప్రకటించారు. వారి స్ఫూర్తితో జగదీశ్వరరెడ్డి 5 కుట్టు మిషన్లు, ఎ.వి.కృష్ణారావు ఒక కుట్టు మిషను, ప్రమోద్ ఒక కుట్టు మిషను వితరణ చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలోపందిటి కామరాజు, కలికి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రమణయ్య, సహాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి సాయిరాం సింగ్, కోశాధికారి వెంకయ్య, పాధ్యక్షుడు రఘురామయ్య, కాలేషా, ఆదిశే షులు, శారద, సుకన్య, జమున తదితర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోటారెడ్డి హాస్పిటల్‌లో విజయవంతంగా మోకాలు, కీళ్ల మార్పిడి ఆపరేషన్



విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు కోటారెడ్డి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు సోమవారం మోకాళ్ళ కీళ్ల మార్పిడి సంబంధించి ఆపరేషన్ డాక్టర్లు విజయవంతంగా చేశారు. గతంలో మోకాళ్ళ,కీళ్ల మార్పిడి చికిత్స నిమిత్తం రోగులు మహా నగరాలకువెళ్లాల్సి వచ్చేది.లక్షలు ఖర్చు చేసి ఆపరేషన్ చేయించుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అదే ఆపరేషన్లు తక్కువ ఖర్చులో మన కందుకూరు కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నందు మోకాలు కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేస్తున్నారు. నగరాల్లో ఒక్కో కాలికి ?160,000 అయ్యే ఖర్చును భరించాలి.కానీ ఇక్కడి కోటా రెడ్డి హాస్పటల్ నందు 80000 వేల రూపాయలకే చికిత్స చేస్తున్నట్లు డాక్టర్ సాకేత్ తెలి పారు.ఈ సందర్భంగా డాక్టర్ సాకేత్ విలేకరులతో మాట్లాడుతూ ఇవాళ మా నాన్న డాక్టర్ శివకు మార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రేపటినుండి 30% డిస్కౌంట్ తోటి అన్ని రకముల మందులు ఇవ్వబడు నన్నారు. మోకాల్లో గుజ్జు అరిగిన వారికి పదివేలకు అయ్యే ఖర్చును 2500వందలకే చికిత్స చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెటిక్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోవూరులో సర్పంచ్ మాధవరావు ఆధ్వర్యంలో గ్రామ సభ



విశాలాంధ్ర కందుకూరు రూరల్ : కందుకూరు మండలంలోనీ కోవూరు గ్రామంలో సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామ సచివాలయం దగ్గర గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల గుర్తింపు ప్రణాళిక ప్రక్రియ 2024-2025 ఆర్థిక సంవత్సరం గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్, సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు, గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హైవే పై బ్లాక్ స్పాట్స్ గుర్తించేందుకు తనిఖీలు

రోడ్డు ప్రమాద నివారణకు చర్యలు : ఎస్పీ



విశాలాంధ్ర -మనుబోలు: నెల్లూరు జిల్లా పోలీస్ సూపరెంట్ ఎస్పి తిరుమలేశ్వర రెడ్డి సోమవారం మనుబోలు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించేందుకు ఆయన పర్యటించారు. ఆయనతోపాటు అడిషనల్ ఎస్పీ. డిఎస్పి వీరాంజనేయరెడ్డి.సిఐ సంగమేశ్వర రావు, ఎస్సై అజయ్ కుమార్, ఆయన వెంట పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పోలీసు ఉన్నతాధికారులకు బ్లాక్ స్పాట్స్ గురించి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పైన సలహాలు సూచనలు ఇచ్చారు.

విద్యా సదస్సుకు హాజరైనఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: విజయవాడలో వైఎస్ఆర్ గురుకులం ఎంప్లాయిస్ అసోసియేషన్, ఏపీ కేజీబీవీ ఉపాధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విద్యా సదస్సు జరిగింది ఈకార్యక్రమా నికిఏపీజిఈఎఫ్ రాష్ట్రచైర్మన్, కాకర్లవెంక టరామిరెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి తో కలిసి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యా యులు వారిని పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. గాంధీ జయంతిని పురస్కరిం చుకొని ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు.